


"బుజ్జీ! ఒక్కసారి ఇలారామ్మా!" పిలుపుతో వెనక్కి విసురుగా తిరిగాడు.

ఆటలాడే వయస్సు.

ఆటలాడుకునే సమయం.

"ఎందుకు" అడిగాడు బుజ్జి.

"ఈ పుస్తకం మీ మోహన్‌కి ఇచ్చెయ్యి" అంది ఆమె.

యధాప్రకారం అది ఎదురింటి మోహన్‌ను చేరింది.

ఆ లేత వయసుగొంతు లక్ష్మిది.

లక్ష్మి పరంధామయ్య మాస్టారు. పార్వతమ్మల ఏకైక సంతానం.

లక్ష్మి అప్సరస కాకపోయినా ఆకర్షణ ఉంది.

మిస మిసలాడే యవ్వనం.

వత్తును సూచించే బరువైన పెద్దకళ్ళు.

పదహారేళ్ళ వయస్సు, అప్పుడప్పుడే వికసిస్తున్నట్లు కన్పించే శరీరవయవాలు.

ఎరుపుకు నలుపుకుమధ్య ఇదమిద్ధమని చెప్పలేని కాంతివంతమైన శరీరచ్ఛాయ.

కొంటె స్వభావం, దానికి వన్నెతెచ్చిన చిలిపి మాటలు ఆమె కళ్ళలోని మెరుపులో, మూతి విరుపులో వింతైన అందం ఉంది. ఇవన్నీ ఆమె సొంతం చేసుకుంది.

టెన్త్ పరీక్షలు వ్రాసి శెలవులు గడుపుతున్న ఆమెకు ఆ పదహారేళ్ళ వయస్సు శరీరంలో తెస్తున్న మార్పులు ఆమెను కుదురుగా ఉండనివ్వడం లేదు.

ఏదో భయంగా, కంగారుగా, నునుసిగ్గుల దొంతరగా.... లేతలేత ఆ యవ్వనం ఏదో తియ్యనిబాధ కావాలంటుంది.

ఈ యవ్వనసుందరి మనస్సుకే సంస్కారం లేదు.

ఎందుకంటే ఆమె మోహన్‌కు బుజ్జిద్వారా పంపించిన పుస్తకం తెల్లని అట్టతో చాలా అందంగా ఉన్నా, దానిపేరు మాత్రం 'రమణి'.

చదివిన పుస్తకంలో వయస్సును రెచ్చగొట్టే వర్ణనలున్నాయి.

అవి లక్ష్మి మనసులో చోటుచేసుకున్నాయి.

ఆమెకు వయస్సుతెచ్చిన ఒంపు సొంపులున్నాయి. వాటిని మాగ్నిఫైచేస్తున్న దుస్తులు ఉన్నాయి. తమకంగా వలపుల తలపులు కోరుకొంటున్నాయి. సెలవుల్లో ఖాళీగాఉన్న ఆమెకు బోరుగా ఉంది.

ఎదురింట్లో మోహన్ ఉన్నాడు. అతని ఫ్రెండుకో అద్దెపుస్తకాల షాపుంది.

ఒకరోజు లక్ష్మి మోహన్‌వాళ్ళింట్లో ఉంది.

'పుస్తకాలేమున్నా ఇవ్వవా?' అంది.

ఇంటికి వచ్చేటప్పుడు చేతిలో పుస్తకంఉంది.

దాని అట్టమీదున్న పేరు 'రాత్రికోహత్య'

ఆ సాహిత్యంలో చెదురు మదురుగా శృంగార వర్ణనలున్నాయ్.

అందులో అనుభవాలున్నాయ్, ఆవేశాలున్నాయి.

లక్ష్మి వివేకాన్ని కోల్పోయేట్లు చేశాయ్. కైవ కోర్కెలను రెచ్చగొట్టాయి.

మనస్సును పురిగొల్పాయి.

ఇలా పుస్తకాలెన్నో చేతులు మారాయి.

లక్ష్మి సాహిత్య దృక్పథం మారింది.

చిన్న తెచ్చుకున్న పుస్తకంలో చిన్న స్లిప్ ఉంది.

దానిమీద వాక్యముంది.

'చదివి ఆనందించడమేనా, అనుభవించాలని లేదా?'

చదవకూడని పుస్తకాలు చదివింది.

మనస్సు ఆహ్వానాన్ని మన్నించింది.

యుక్తవయస్సొచ్చినా, యుక్తించలేని మనస్సుంది.

సమయంకోసం ఎదురు చూస్తుంది.

సాయంత్రపు సిన్మా (తెలుగు) ఉపాయం చెప్పింది.

తల్లి తండ్రి పడుకున్నరాత్రి,
నిశ్శబ్దంలో నిశాచరిలా లేచింది లక్ష్మి.
ఎదురింట్లో వెలుగుతున్న లైటుంది.
మోహన్ వెయిటింగ్‌ను తెలియజెప్తోంది.
అతనికి ఇరవై రెండేళ్ళ వయస్సుంది.
చదువుతున్న ఫైనల్ డిగ్రీఉంది.
చేతిలో పుస్తకం ఉంది.
దానిపేరు 'బాత్‌రూమ్‌లో భాగోతం'
దొడ్డివైపునుండి బయటికొచ్చింది లక్ష్మి.
మోహన్‌కు దొంగ చూపులున్నాయ్.
చేతో సైగలున్నాయి.
అందుకున్న లక్ష్మి పక్కనున్న గుబురుచెట్టు క్రిందికి నడచింది.
'ఏమిటీ? ఈ రాత్రివేళ పిలిచావు' ఏమిఎరగ నట్టుగా అన్నాడు అతను.
'నిన్నటి చీటీ చూసాను' అంది ఆమె.
అర్థమయింది అతనికి.
అర్థమవ్వాల్సిందే అయింది.
ఆ నిశీధిలో, ఆ చెట్ల గుబురులో ఎవరికీ లేలేతగొంతులో కోరిక ఉంది.
ఆరవగా చేతిని పట్టుకున్నాడు.
అతని చేయిలో ఆమెచేయి ఉంది.
ఆ స్పర్శలో విద్యుత్ ప్రవసిస్తోంది. ఆయ స్కాంతపుటాకర్షణ ఉంది.
ఇంకోచేయి జడు పట్టుకుంది.
పువ్వులను తడిమినవ్రేళ్ళు ఆమె భుజాలను, పువ్వులాంటి ఆమె శరీరాన్ని తడుముతున్నాయి.
ఏదో సంకోచంగా, భయంగా, సిగ్గుగా ఉంది.
ఆనందంగా, తియ్యని బాధగాఉంది.
చదివిన పుస్తకాలలో వర్ణనలు పదురౌతుందే ఏదో చెప్పలేని హాయిని అనుభవిస్తుంది.
నిరోధించలేక పోతోంది.
విశ్రాంతిగా ఉంది.
లేలేత మిసమిసలాడే యవ్వనాన్ని తొలి సారిగా అర్పించుకుంది.

* * * *

ఒక పుస్తకం చూపిస్తున్నాడు కటకటాల నుండి.
దాని పేరు 'రాత్రికి రా'
మర్నాటి నుండి వీధిగదిలో లక్ష్మికూర్చోదు.
పార్వతమ్మ కూర్చోనివ్వదు.
కూర్చున్నా కనపడదు.
కటకటాలకు కర్టెన్లు ఉన్నాయి.
మోహన్‌ను మందలిద్దామంటే....
"మీ బంగారం మంచిది కాకపోతే........"
గుర్తుకొచ్చింది.
లక్ష్మిని తిట్టింది.
బెల్టుతో కొట్టింది.
—పుస్తకాలే పిల్లల్ని పాడుచేస్తున్నాయి అనుకుంది.
అన్ని పుస్తకాలు మాన్పించేసింది.
వాళ్ళింటికి ఇప్పుడు ఒకే ఒక పుస్తకం వస్తుంది.
దాని పేరు....
రామకృష్ణప్రభ.

# 'హిస్టీరి'

## చంచలి

కన్పించని చీకట్లో—
అదే వారికి ఆశ్రయమిచ్చింది.
ఆమె వేసుకున్న గులాబీరంగు నైలక్స్‌వోణీ ఆమె అందాలను బయట పెడుతోంది.
తలారా స్నానించింది కాబోలు, ముంగురులు స్వేచ్ఛగా కదులుతూ ముఖాన్ని ముద్దాడుతున్నాయి.
నల్లని కురులమధ్య తెల్లని నుదుటిమీద ఎర్రని తిలకం ఉంది.
రెండుజడలు భుజాలుమీదుగా ఉన్నాయి.
తురుముకున్న చామంతిపూలు వికసిస్తున్న యవ్వనానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి.
ఆమె మబ్బులమధ్య చందమామలా ఉంది.
'ఇన్ని పుస్తకాలు చదువుతున్నావు. ఏమీ అన్పించటం లేదా? లోగొంతుతో అన్నాడు.
'ఎందుకులేదు. మనస్సంతా ఏదో అయి పోతోంది. తియ్యని గుబులుగా ఉంది.
కొద్దిగా వణుకుతున్న ఆమె స్వరంలో సరిగమలున్నాయి.
వయ్యారంలో మధురిమలున్నాయి.
అదే నెలలో అలా ఐదారుసార్లు జరిగింది.
పగలంతా పరధ్యానంగా ఉన్న లక్ష్మి చీకటి పడేసరికి హుషారుగా ఉంటుంది.
పొద్దెక్కినా లేవదు.
ఎర్రబారిన కళ్ళు నిద్ర లేమిని సూచిస్తూ ఉంటాయి.
అనుమానం కలిగింది పార్వతమ్మకి.
ఫలితం, ఎదిగిన కూతురికి కాపలాకాస్తోంది.
ఈసారి ఇద్దరికీ కళ్ళు ఎర్రగా ఉంటున్నాయి.
లక్ష్మిని మోహన్ వాళ్ళింటికి వెళ్ళనివ్వట్లేదు.
ఇంట్లోనే బందీగా ఉంచి.
బయటకె తైతోడుగా పార్వతమ్మ ఉంటుంది.
చదవడానికి కావాల్సిన పుస్తకాలేమీ లేవు.
పార్వతమ్మ ఇచ్చింది రెండు పుస్తకాలు.
ఒకటి మహాభారతం, రెండోది రామాయణం.
ఎప్పుడూ ఏదో వంకతో బైటకెళ్ళాలని చూస్తుంది.
ఒకరోజు సాయంత్రం....
వీధి గదిలో కూర్చున్న లక్ష్మికి ఎదురింటి మోహన్ సైగలు చేస్తున్నాడు.
సినిమాలను కూడా తగ్గించేసింది.
లక్ష్మి సినిమాలకు చాలా తక్కువగా వెడుతుంది తల్లితో.
వాటి పేర్లు 'కలియుగ దైవం, గౌరీదేవి మహిమలు'

* * * *

ఆ సాయంకాలం లక్ష్మికేమీ తోచట్లేదు.
ఇంట్లో నిర్బంధం ఎక్కువైపోయింది.
ఎప్పుడూ తనని రెండు కళ్ళు కాపలా కాస్తున్నాయి.
ఇంతలో పార్వతమ్మ 'ఏమే లక్ష్మీ! గ్లాసుడు పంచదార విశాలాక్షికిచ్చేసిరా.' అంది.
ఎప్పుడు.... ఏ వంకతో.... బైటకువెళ్దామా అనుకున్న లక్ష్మికి ఇది మంచి అవకాశంలా తోచింది.
దానిని తీసుకొని లేడిలా గంతులేస్తూ వెళ్ళిపోయింది.
ఈ సారి ఇంకో రెండు కళ్ళు ఆమెను పరిశీలిస్తున్నాయి.
అవి మోహన్‌వి.

గాలికి ఎగురుతున్న పైట వెనుక అందాలను గుచ్చ్వ్రగించి చూస్తున్నాడు మోహన్.

ఇంట్లో తిట్లు, బెదిరింపులు, బెల్టుదెబ్బలు ఆమెను అటువైపు తల తిప్పనివ్వలేదు.

కాలింగ్ బెల్ సుతారంగా నొక్కింది.

ఆ యిల్లు శాంతారాంది. మెడికల్ రిప్రజెంటేటివ్, నెలకు సగంపైగా కేంపుల్లో ఉంటాడు.

విశాలాక్షి అతని అర్ధాంగి.

పెళ్ళయి మూడేళ్ళయినా ఇంకా ఏ విశేషమూ లేదు.

బెల్ మ్యూజిక్‌కు ఎటువంటి రెస్పాన్సూ లేకపోవడంతో నొక్కి నొక్కి విసుగొచ్చి డోర్ గట్టిగా గెంటింది.

ఎవరు ఎలా వేశారో, ఏ కంగారులోనో మరి సరిగ్గా లాక్ పడలేదు.

నెమ్మదిగా డోర్ తెరుచుకొంది.

విశాలాక్షి లోపల ఉన్నట్లుంది, ఆమెను చిన్నపిల్లలా కెవ్వున అరచి భయపెట్టాలని అడుగులో అడుగు వేస్తూ శబ్దం కాకుండా వెళ్ళిన లక్ష్మికి....

డోర్ కర్టెన్ తొలగింపులో కనపడిన దృశ్యం.... ఆమెను నిశ్చేష్టురాలిని చేసింది....

ఆ డబుల్‌కాట్‌మీద ఉన్నవాళ్ళిద్దరిలో ఒకరు తెలుసు. ఆమె విశాలాక్షి.

అస్తవ్యస్తమైన చీరతో అర్ధనగ్నంగా ఉన్న ఆమె మీదికి ఒరిగి ఉన్న కండలు తిరిగిన ఆ వ్యక్తి ఆమె భర్త శాంతారాం మాత్రం కాదు. ఎవరో లక్ష్మికి తెలియదు.

ఆ క్షణంలో ఏం చెయ్యాలో పాలుపోక చేతిలో ఉన్న గ్లాసును అక్కడే ఉంచి గబగబా వెనక్కి తిరిగి ఇంట్లోకొచ్చి పడింది.

చీకటి పడింది.

లక్ష్మికి కనుమూసినా, తెరచినా అదే దృశ్యం కన్పడుతోంది.

భర్తఉండగా ఆమెకు అదేం బుద్ధి....ఛీ....ఛీ

ఎవరో పరాయి మొగాడితో....అసహ్యంగా..

మగతగా నిద్రపట్టింది లక్ష్మికి.

ఆ సంఘటన మర్చిపోలేకపోతోంది.

అదే స్థితిలో తను మోహన్‌తో.... ఆ ఆలోచన ఆమెను ఆ అర్ధరాత్రిపూట చన్నీళ్ళ

## లవ్

ఇద్దరు ప్రేమికులు మాట్లాడుకుంటున్నారు.

"ఇంటికి ఎప్పుడు వెళ్ళాలను కుంటున్నావ్ డియర్?" అడిగాడు కిరణ్.

"ప్రస్తుతం నీ దగ్గర డబ్బు ఎంత ఉంది?" అడిగింది ప్రేయసి ఉష.

"దాదాపు రెండువేలు" చెప్పాడు కిరణ్.

"అయితే వచ్చే వారం దాకా వెళ్ళను..." అంది ఉష.

—కె. కిరణ్‌కుమార్

స్నానం చేయిస్తోంది.

అంత అర్జంట్‌గా స్నానిస్తున్న ఎదిగిన కూతుర్ని ఏమన్లేక ఏమెరగనట్టుగా నిద్ర నటించింది పార్వతమ్మ.

ఉదయమే విశాలాక్షి ఇంటికి వెళ్ళింది లక్ష్మి.

అప్పుడే వంట పూర్తిచేసి చేత్తో పుస్తకం పట్టుకుని కూర్చుంది.

ఆమె చేతిలోఉన్న పుస్తకాన్నిచూసి ఆశ్చర్యపడింది లక్ష్మి.

ఆ పుస్తకం పేరు "రాత్రికో అమ్మాయి"

అట్టపై నున్న బొమ్మ లోపలి విశేషాలను వ్యక్త పరుస్తోంది.

ఛీఛీ.... పెళ్ళయినా ఈ పుస్తకాలు చదువుతుందేంటీవిడ అనుకున్నా పెళ్ళవని తను మాత్రం చదవలేదేంటి.

లక్ష్మిని చూసిన విశాలాక్షి క్షణకాలంపాటు తటపటాయించినా మామూలుగానే 'ఏమిటిలా వచ్చావ్?' అంది.

'నిన్న సాయంకాలం పంచదార తీసుకున్నారా?' అడిగింది.

ముందు ఉలిక్కిపడి తరువాత కంగారు పడింది విశాలాక్షి.

'ఏం చూశావ్ లక్ష్మి?'

'మీతో ఆయనెవరో మంచమ్మీద'....వెంటనే విశాలాక్షి సర్దుకుంది.

"చూసావా? ఎవరితోనన్నా చెప్పావా కొంపదీసి" చెప్పలేదు కదా?'

'అబ్బే, ఎవరితో చెప్పలేదు'

హమ్మయ్య! నిట్టూర్చింది.

పుస్తకంపడేసి ఇద్దరికీ హార్లిక్స్ కల్పుతోంది.

లక్ష్మి మనసు పీక్కుపోతుంది.

అటువంటి పుస్తకాలు చదివి చాలా కాలమైంది.

అలవాటెక్కడికి పోతుంది.

లక్ష్మి తీస్తుంటే 'పెళ్ళికానివాళ్ళు ఇటువంటివి చదవకూడదు లక్ష్మి.' అంది విశాలాక్షి.

మౌనంగా తలెత్తి, తీక్షణంగా క్షణంసేపు విశాలాక్షి వంక చూసి వదిలేసి వెళ్ళిపోయింది.

లక్ష్మి కొంపదీసి శాంతారాంకు చెప్పేస్తుందేమోనన్న సందేహం ఆమెను పీడించినా, బయట పడలేదు.

వయసొచ్చిన ఆడ పిల్లలు ఇటువంటి రహస్యాలు ఎంత గుప్తంగా దాచుకుంటారో ఆమెకి బాగా తెల్సు.

ఆమెకీ అనుభవం ఉంది.

డోర్ లాక్ చేసింది

* * * *

లక్ష్మి ఆలోచిస్తూ మంచంమీద పడుకుంది. ఆమె ఆలోచనలు విశాలాక్షి చుట్టూ తిరుగుతున్నాయి.

ఒకవేళ శాంతారాం పొరపాటున చూస్తే....

విశాలాక్షి బ్రతుకేమైపోతుంది. ఇటు వంటిదాన్ని క్షమించగల శక్తి ఏ మగాడికుంటుంది. తెలిసి కావాలనిచేసిన తప్పును ఎవరూ క్షమించలేరు.

అరె! తన ఆలోచనలు ఇలా ఎక్కడికో వెళ్ళిపోతున్నాయి. తనకి పెళ్ళయినతరువాత తనకు మోహన్‌కు గల సంబంధం తన భర్తకు తెలిస్తే....

నియంత్రణా సాధనం ఉపయోగించడంతో ఎటువంటి శారీరక మార్పు రాకపోవచ్చు.

కానీ మానసికంగా....

సంస్కారవంతంగా ఉందామని ఉన్నా మోహన్‌ని చూస్తుంటే .... మోహనే కాదు ఎవరైన ఏ మగాడినైనా చూస్తుంటే చదివిన పుస్తకాల్లోనిదృశ్యాల్నే మనస్సు ఊహించుకుంటోంది. ఆసమయంలో మనస్సును అదుపులో ఉంచడం తన తరం కాదు.

ఇటువంటి వివేకవంతమైన ఆలోచనలు అప్పుడురావు. అందుకే ఎవరైనా అటువంటి చెత్తసాహిత్యం చదవకూడదు అంటారుకాబోలు.

తను జీవితంలో ఎంత పొరబాటు చేసింది.

లక్ష్మికి ఆలోచనలు క్షణభంగురంమాత్రమే.

ఒకరోజు....

బుజ్జిచేత మోహన్ పంపిన చీటిని చూసి.... రుచిమరిగిన పులి....రాత్రి పూట తమ యింటి పెరట్లో మోహన్‌ని కలిసినపుడు....అతన్నుతను ముద్దులాడుకుంటున్న సమయంలో ....... నిద్ర పట్టక పెరట్లోకి వచ్చిన తండ్రి కంట పడింది


# కమ్మవారి సంబంధాలకు
## కాకతీయ ఇన్‌ఫర్‌మేషన్ సర్వీస్



అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా & బ్రిటన్ లో స్థిరపడినవారికి మాద్వారాకుదిరిన సంబంధాలు ఎన్నో! మీరుకోరుకునే సంబంధాలవివరాలు మరెన్నో! ఇప్పటికే పందలాదికమ్మవారిసంబంధాలు సమకూరుస్తూ ఎప్పటికీ తిరుగులేనిసేవలందిస్తున్నసంస్థ

**కాకతీయ ఇన్‌ఫర్‌మే[illegible] సర్వీస్**

బెంజిసర్కిల్, లారీఓనర్స్ కళ్యాణమండపంఎదు[illegible]యవాడ-6. PHONE 52499

దృశ్యం. మోహన్ చీకట్లో తప్పుకున్నాడు.

తండ్రి కంటపడిన లక్ష్మి తడబడి, తంగారు వడి ఇంట్లోకి వచ్చి తన గదిలో పడుకుంది.

పరంధామయ్య ఏమీ మాట్లాళ్ళేదు.

ఆ భయంకరమైన నిశ్శబ్దంలో హృదయ స్పందన వేగం పెరిగింది లక్ష్మికి.

ఆ రాత్రి ఇద్దరికి నిద్రపట్టలేదు.

ఉదయమే కోపంతో బుసలు కొడుతున్న తండ్రను చూసి భయపడుతుంది పార్వతమ్మ.

లేచింది మొదలు తననూ, పిల్లనూ కొరకొరా చూస్తుండటంతో.... రాత్రి ఏదో జరిగిందని అర్థమైంది.

ఇన్ని చెప్పినా, కొట్టినా, బెదిరించినా దీని బుద్ధి కుక్కతోక లాంటిది. చంచలమైన ఆ స్వభావం ఎప్పుడు మారుతుందో, ఏమో!

కొంతవరకు ఊహించినా, భార్యను నిలదీసి నిజం తెలుసుకున్నాడు పరంధామయ్య.

పరువు ప్రతిష్ఠలకు ప్రాణంపెట్టే ఆయన మనసులో జరిగిన అంతర్యుద్ధానికి ఫలితం....

లక్ష్మికి సుందరంతో పెళ్ళయి నెల పూర్తయ్యింది.

సుందరానికి అనుమానాలు జాస్తి, అయినా పెళ్ళాన్ని బంగారంలా చూసుకుంటాడు.

ఐదింటికల్లా ఆఫీసునుండి వచ్చేస్తూ లక్ష్మిని పువ్వుల్లో ముంచెత్తుతాడు.

తొమ్మిదింటి కల్లా లైటార్పేస్తాడు.

రోజు అరుణ కాంతిని వెదజల్లుతున్న ఎర్రని జీరల కళ్ళతోనే లేస్తోంది లక్ష్మి.

అయినా లక్ష్మికి సంతృప్తి లేదు.

ఎందుకంటే సుందరం చెత్త సాహిత్యపు మాస పత్రికలు చదవలేదు.

అయినా సుందరంతో గడిపిన ప్రతిక్షణం లోనూ మోహనే గుర్తు కొస్తాడు లక్ష్మికి.

యవ్వనపు తొలిదశలో పొందిన ఆ అనుభవాలను లక్ష్మి మర్చిపోలేకపోతోంది.

ఇలా మనసులో ఒకరు, ఎదుట ఒకరు లక్ష్మి తట్టుకోలేక పోతోంది.

ఇలా కాలచక్రం దొర్లి పోతుండగా... లక్ష్మి జీవితాన్ని ఈదలేక ఈడుస్తున్న తరుణంలో....

ఒకరోజు మోహన్ వచ్చాడు. సుందరం ఇంట్లో లేడు ఆఫీస్‌కెళ్ళాడు. పొమ్మని చెప్పడానికి లక్ష్మి మనస్సు అంగీకరించలేదు. రాగరంజితమైన ఆమె మనస్సు పొమ్మని ఎలా చెప్తుంది. రమ్మని అనడానికి.... సుందరం అనుమానపడితే.... బ్రతుకు బుగ్గవుతుంది. సంసార రథం కూలి పోతుంది.

ఆఫీస్ నుండి వచ్చిన సుందరం, మోహన్ ఎవరని ప్రశ్నించాడు.

ఎవరని చెప్తుంది. అమ్మ తరఫు చుట్టాలని చెప్పింది.

రెండ్రోజులున్న మోహన్ లక్ష్మితో అతి చనువుగా ప్రవర్తించడం చూస్తే అనుమానపు బీజం సుందరంలో మొలకెత్తి, ఆ రెండ్రోజులూ సెలవుపెట్టి కూర్చున్నాడు.

'వచ్చిన పని నెరవేరలేదంటూ' వెళ్ళిపోయాడు మోహన్. లక్ష్మిని మందలించాడు సుందరం.

అమాయకంగా, దీనంగా మొహంపెట్టి నిలుచున్న లక్ష్మిని ఏమనలేక కోపాన్ని దిగమ్రింగుకున్నాడు.

మళ్ళీ నెల తిరక్కుండానే మోహన్ వచ్చాడు.

సరిగ్గా ఆ సమయానికి సుందరం మూడ్రోజులు క్యాంప్‌కు వెళ్ళాడు.

అదను చూసిన మోహన్‌కి బంగారు అవకాశం దొరికింది. ఒక్కతే వున్న లక్ష్మిని వున్న రెండు రోజులు మోహన్ నిద్ర పోనివ్వలేదు. మోహన్ వెళ్ళిపోయాడు.. పని నెరవేరిన సంతోషంతో

మూడోరోజు ఉదయానికల్లా లక్ష్మి వళ్ళు వెచ్చబడింది. మగతలో మూలుగుతూ, నలతగా ఉన్న లక్ష్మిని డాక్టర్ దగ్గరకు తీసుకెళ్ళాడు సుందరం. లక్ష్మిని ఏమీ అడగలేని సుందరానికి పనిమనిషి రత్తి అంతా చెప్పింది.

తనను ఆ రెండ్రోజులు పనోకి రావద్దన్నారని. ఎవరో మొగోరు వచ్చారని.

డాక్టరు 'కంగ్రాచ్యులేషన్స్' చెప్పి తండ్రి కాబోతున్నాడని, లక్ష్మిని చాలా జాగ్రత్తగా చూసుకోమని చెప్పింది.

రెండు ఇంజక్షన్లూ, నాలుగు టేబ్లెట్లూ పడే సరికి లేచి చక్కా తిరిగింది.

ఆరోగ్యం బాగుపడినా ఏమీ చెప్పని లక్ష్మిని చూస్తుంటే కోపం వచ్చేస్తుంది సుందరానికి. సమయంకోసం ఎదురుచూస్తున్నాడు. గట్టిగా ప్రశ్నించినా కథలు చెప్తుంది కాబట్టి, రెడ్ హేండెడ్‌గా పట్టుకుంటే అన్నిటికీ బాగుంటుందని మౌనంగా ఊరుకున్నాడు.

సుందరం ఏమీ అడక్కపోవడం, మామూలుగానే వుండటంతో లక్ష్మికి చాలా భయంగా ఉంది. ఏ క్షణాన ఏం విరుచుకుపడుతుందో అన్నట్లుగా ఉంది. కాని మోహన్‌ని చూస్తే మైమరచిపోతుంది. ఊహాలోకాల్లో విహరిస్తున్నట్లుగా వుంటుంది. జరుగుతున్న కథకు కాలమే సాక్ష్యమన్నట్లుగా... ముందుకు పయనిస్తూనే ఉంది. లక్ష్మి ఇద్దరు పిల్లల తల్లి.

సంధ్య, కిరణ్‌లు ముద్దుముచ్చటగా 'మేమిద్దరం మాకిద్దరు' సినాదంలా వుంటారు.

వయస్సు పెరిగేకొద్దీ కిరణ్‌లో ఏవో అస్పష్టమైన మార్పులు కలిగి, పోలికలు ఎవరివో కనబడటంతో సుందరానికి కిరణ్ అంటే ఏహ్యత పెరుగుతోంది.

ఒకరోజు పిల్లలు కాన్వెంట్‌కి, సుందరం ఆఫీసుకి వెళ్ళినప్పుడు మోహన్ వచ్చాడు.

మగవాళ్ళలో వయస్సు పెద్దగా మార్పు తేలేదు. ఎప్పటిలాగే చలాకీగా, చొరవగా వున్నాడు. పెళ్ళయిందట. పిల్లలట. కాని లక్ష్మితో పొందిన ఆనందాన్ని భార్యతో అనుభవించలేకపోతున్నాడట.

అతనితో పాత అనుభవాలు జ్ఞప్తికొచ్చి ఆమె మనస్సు సిగ్గుతో మూగబోయింది.

యధాప్రకారం తలుపులు మూసుకొని పావుగంట అనంతరం తెరుచుకున్నాయ్.

పావుగంట క్రితం అక్కడేమున్నాయో, ఇప్పుడూ అవే వున్నాయి. కొత్తగా మోహన్ కాల్చిన సిగరెట్ పీకలు. పెద్ద టేబిల్‌మీద వున్నాయి.

అర్జంట్‌గా క్యాంప్ వెళ్ళాల్సి వచ్చి సూట్‌కేస్ సర్దుకోవటం కోసం ఇంటికొచ్చిన సుందరానికి, గేటు దాటుకుంటూ ఈల వేసుకుంటూ వస్తున్న మోహన్ కన్పించాడు.

మోహన్ సుందరాన్ని చూడలేదు.

లోపలికి వెళ్ళిన సుందరానికి బెడ్‌రూమ్‌లో కన్పించిన దృశ్యం అతన్ని చిత్తరువులా నిలబెట్టింది. అస్తవ్యస్తమైన చీరతో, అరమోడ్పులైన కళ్ళతో, అద్భుతమైన హాయిని అనుభవించిన ఫీలింగ్ మొహంలో ఎక్స్‌ప్రెషన్ కన్పడుతుండగా టేబిల్‌మీద వున్న స్వీట్‌బాక్స్, పాలగ్లాసు, వెలుగుతున్న అగరువత్తులు, గదంతా వ్యాపించివున్న సెంటు పరిమళం సుందరానికి చెప్పాల్సిందే చెప్పాయి.

లక్ష్మి ఆ మత్తులోనే ఉంది. ఏవేవో కలలు కంటుంది, తను మోహన్ గాలిలోకి ఎగిరిపోతున్నట్టు, అతని కౌగిలిలో తను కరిగిపోతున్నట్టు.

సుందరం త్వరితంగా నిర్ణయం తీసుకున్నాడు. ఆ నిర్ణయం ఏమిటంటే........

* * * *

చట్టబద్ధంగా సుందరం లక్ష్మి విడిపోయి సరిగ్గా ఐదు సంవత్సరాలైంది.

కిరణ్ లక్ష్మి దగ్గర, సంధ్య సుందరం దగ్గర పెరుగుతున్నారు.

తను చదివింది తక్కువైనా, జీవితం నేర్పిన అనుభవాలు, ఎదురైన సంఘటనలు లక్ష్మిని ఉత్తేజపరిచి, ప్రేరేపింపజేసి రచనలుగా వెలువడుతున్నాయి.

ఆమె ఎప్పుడూ నవయువతులకు మాత్రమే నవలలు వ్రాస్తుంది. వాళ్ళకి తనలా తప్పటడుగులు వేయకుండా సందేశాల్ని అందజేస్తుంది.

ఇప్పుడు ఆంధ్రదేశంలో అగ్రశ్రేణి రచయిత్రి లక్ష్మి. కొత్తగా నవలారూపంలో వచ్చిన తన సూపర్‌హిట్ సీరియల్ 'పదహారేళ్ళ వయస్సు'ను ఆమె చదువుకొంటోంది. వికలిత మనస్కురాలై, విషాదోద్వేగంతో చలించిపోతున్న ఆమె హృదయాంతరాళంలో పొంగి పొరలిన పశ్చాత్తాపం కన్నీరై కట్టలు తెంచుకు ప్రవహిస్తోంది. •


సిటీ పబ్లిక్ స్కూలు
(ఇంగ్లీష్ మీడియం)
విజయవాడ-8 ఫోన్: 63188
L.K.G నుండి
10వ తరగతి వరకు
హాస్టలు, బస్సు సౌకర్యము కలదు
EMARKAY